## కుంభకోణాలకు కేరాఫ్ కాంగ్రెస్

బూడిద, బియ్యం, భూములు అన్నింటా అక్రమాల ఆరోపణలు

రియల్ ఎస్టేట్‌ను దెబ్బకొట్టిన 'ఫిక్స్‌డ్' వసూళ్లు

కస్టమ్స్, ఈడీ వరకు చేరిన గడియారాల స్మగ్లింగ్ › 11

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఇయర్ రౌండప్ - 2024
నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

బుధవారం WEDNESDAY 4.12.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+12 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4 + 12 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 179 ‖ వెల (Price) రూ.6.50

తదియ

బుధవారం, సూర్యోదయం: 6-32, సూర్యాస్తమయం: 5-41. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: తదియ పగలు 1-11 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ సాయంత్రం 5-15 వరకు. వర్జ్యం: రాత్రి 1-19 నుంచి రాత్రి 2-56 వరకు. రాహుకాలం: పగలు 12-06 నుంచి పగలు 1-29 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-44 నుంచి పగలు 12-28 వరకు. అమృతకాలం: పగలు 12-20 నుంచి పగలు 1-58 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## విద్యార్థులను పొట్టన పెట్టుకుంటరా?

గురుకులాల్లో మెరుగైన భోజనం అందించలేరా?

పరిశీలనకు వెళ్తే స్కూల్ గేట్లకు తాళాలు వేస్తరా? › 2

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఫైర్

## ఆదర్శ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ › 2

ఐదుగురు విద్యార్థినులకు అస్వస్థత


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 85 | 90 | 162 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 112 | 185 |

Conditions Apply.
Issued in the interest of consumers





# లక్ష కేసులు పెట్టినా..

# ప్రశ్నించడం ఆపను

నీకు తెలిసింది దబాయింపు.. కేసుల బనాయింపే

ఎన్ని కుతంత్రాలు చేసినా నా పోరాటం ఆగదు

రెండు నాల్కల ధోరణిని ప్రశ్నించినందుకు తప్పుడు కేసు

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం



> మిస్టర్ రేవంత్‌రెడ్డీ.. నీ అన్యాయాలను నిలదీస్తున్నందుకు, ప్రజల పక్షాన ప్రశ్నలు సంధిస్తున్నందుకు, నీ నిజ స్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు భరించలేక నాపై అక్రమ కేసులు బనాయిస్తున్నవ్.. నువ్వు లక్ష కేసులు పెట్టినా సరే.. ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపను.. ప్రజాకోర్టులో నీకు తగిన శిక్ష పడేదాకా పోరాటం ఆపను. - హరీశ్

హైదరాబాద్, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ): 'రేవంత్‌రెడ్డీ.. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పుచేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడం' అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు విరుచుకుపడ్డారు. 'నువ్వెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ప్రశ్నించడం కొనసాగిస్తూనే ఉంటా' అని హెచ్చరించారు.'నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, ప్రజల పక్షాన ప్రశ్నలు సంధిస్తున్నందుకు, నీ నిజ స్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు భరించలేక నాపై అక్రమ కేసులు బనాయిస్తున్నవ్.. నువ్వు లక్ష కేసులు పెట్టినా సరే.. ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపబోను' అంటూ మంగళవారం ఎక్స్ వేదికగా తెగేసిచెప్పారు. 'రుణమాఫీ విషయంలో దేవుళ్లను దగా చేసినవ్ అన్నందుకు యాదగిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో, ఎగవేతల రేవంత్‌రెడ్డి అన్నందుకు బంజారాహిల్స్‌లో, సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టును నాకు ఆపాదిస్తూ సైబర్‌క్రైమ్‌లో, పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డు మీద ఈకలు పీకిన చందంగా మానకొండూర్ పోలీస్‌స్టేషన్లలో కేసులు పెట్టించినవ్' అంటూ నిలదీశారు. 'ఇప్పుడు నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించినవ్' అని మండిపడ్డారు.

## హరీశ్‌పై మరో కేసు

సీఎంకు కొరకరాని కొయ్యగా హరీశ్‌రావు

ప్రభుత్వ తప్పులను ప్రశ్నిస్తున్నందుకు పగ!

వైఫల్యాలు ఎత్తి చూపుతున్నందుకే కక్ష!

అక్రమ కేసులతో బెదిరించే ప్రయత్నం › 3

ఇప్పటికే హరీశ్‌పై నాలుగు కేసులు నమోదు

ఫోన్ ట్యాపింగ్‌పైనే మళ్లీ కేసు పెట్టిన కాంగ్రెస్ నేత

కాంగ్రెస్ సర్కారు తీరుపై బీఆర్ఎస్ మండిపాటు

**టార్గెట్ చేసి మరీ హరీశ్‌పై కేసు: పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

**ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నందుకే: కౌశిక్‌రెడ్డి**

**అక్రమ కేసులే నీ ఏడో గ్యారెంటీనా?: డాక్టర్ సంజయ్**

**కేసులతో భయపెట్టలేరు: పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**ఎండగడుతున్నందుకు కక్ష: పట్లోళ్ల శశిధర్‌రెడ్డి**

**కాంగ్రెస్ కోటను కబళించే శక్తి హరీశ్: రాకేశ్‌రెడ్డి**

**అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే కేసులు: దాసోజు**

**రేవంత్ నిరంకుశ వైఖరికి నిదర్శనం: ఎర్రోళ్ల** › 3

**ఇది పిరికిపందల చర్య: కేతిరెడ్డి వాసుదేవరెడ్డి**

## మరో రైతు ఆత్మహత్య › 2

దిగుబడులు సరిగా రాక.. అప్పు తీర్చలేక మనస్తాపం

వరంగల్ జిల్లాలో ఘటన



## రంగనాయకసాగర్‌కు సాగునీరు కష్టమే!

అన్ని ప్రాజెక్టుల కింద 365 టీఎంసీలు.. వాటితో 42 లక్షల ఎకరాలకు నీరు › 6

స్టేట్‌లెవల్ కమిటీ నిర్ణయం

- రేవంతన్నా.. ఇయ్యకున్నా గొప్పలు ఎందుకన్నా?



హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్‌లో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతుండగా పింఛన్లు, రేషన్‌కార్డులు ఇవ్వాలని చేతులెత్తి కోరుతున్న నవనీత

# తిరగబడ్డ మహిళలు

- ఒకేరోజు 4 చోట్ల కాంగ్రెస్ నేతల నిలదీత
- ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు, రేషన్‌కార్డులివ్వు.. అప్పుడు పండుగలా సభలు పెట్టుకుందాం
- సీఎం రేవంత్ సభలో మహిళ నవనీత నిరసన
- ఆగని బస్సులకు ఉచిత బస్సు మాకెందుకు? మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరిని నిలదీసిన మహిళలు
- తులం బంగారం ఏదని ఎమ్మెల్యే వివేక్‌పై ప్రశ్నలు
- డబుల్ బెడ్రూం ఇండ్లు ఇంకెప్పుడిస్తరు..? కల్వకుర్తిలో ఎమ్మెల్యేను ఘెరావ్ చేసిన ప్రజలు

హైదరాబాద్‌లో సచివాలయానికి కూతవేటు దూరంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సభలో సాక్షాత్తు సీఎం రేవంత్‌రెడ్డినే ఓ మహిళ నిలదీసింది. 'గొప్పలు ఎందుకన్నా.. ముందు ఇచ్చిన మాట ప్రకారం రేషన్‌కార్డులు, పింఛన్లు ఇవ్వన్నా.. నీకు పుణ్యముంటుంది' అంటూ నిరసన స్వరం వినిపించింది. నారాయణపేట జిల్లా మక్తల్‌లో ఆర్టీసీ ఫ్రీ బస్సుపై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని, మంచిర్యాల జిల్లాలో ఎమ్మెల్యే వివేక్‌ను, నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డిని మహిళలు ప్రశ్నించారు. నిలదీతలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న నేతలు ప్రసంగాలను హడావుడిగా ముగించి వెళ్లిపోతున్నారు. › 11

# 50 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ

**ఓఆర్ఆర్‌కు అనుబంధంగా ముచ్చర్లలో నగరం.. టోక్యో, న్యూయార్క్‌తో పోటీ పడేలా నిర్మిస్తాం**

**35 వేల కోట్లతో ఆర్ఆర్ఆర్‌కు ప్రయత్నం.. హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం** › 11

**లక్షన్నర కోట్లతో మూసీ పునరుజ్జీవం.. హైడ్రా కూల్చుతున్నది అక్రమ నిర్మాణాలే : సీఎం రేవంత్**


